# చలో నల్లగొండకు రైతన్నలు సిద్ధం

- హుజూర్‌నగర్ నుంచి 15 వేల మందికి పైగా తరలివెళ్లే అవకాశం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 12 : నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లేందుకు రైతన్నలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు సన్నద్ధం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పడంతో రైతన్నలు కన్నెర్ర చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణ జలాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తున్నది. నల్లగొండ జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సభకు హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సారథ్యంలో నియోజకవర్గం నుంచి 15 వేల మంది తరలివెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు గ్రామాల నుంచి రైతులు, బీఆర్ఎస్ అభిమానులను పెద్ద ఎత్తున తరలించేందుకు డీసీఎంలు-120, టాటా ఏస్‌లు, తుపాన్లు-200, కార్లు-100 వాహనాలను ఏర్పాటు చేశారు. దానికి తగ్గట్టుగా వారం రోజుల నుంచి గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

### కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు తెలిపేందుకే



శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను, కేఆర్ఎంబీకి అప్పజెప్పుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని బహిర్గతం చేసేందుకే బీఆర్ఎస్ పార్టీ అధినేత నల్లగొండ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు జనాలు తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశాం. గ్రామాల నుంచి ప్రజలు, రైతన్నలు స్వచ్ఛందంగా తరలి రానున్నారు. ఈ సభ ద్వారా కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు ప్రజలకు తెలిసి వస్తుంది.

– శానంపూడి సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, హుజూర్‌నగర్

**పలువురికి పరామర్శ**

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ మండల రాజేశ్, మాజీ వైస్ ఎంపీపీ, సీపీఎం సీనియర్ నాయకుడు అరిబండి శ్రీరామయ్యను శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. అనంతరం సీజీఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.45 లక్షలతో చేపట్టిన రామాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, ఉపాధ్యక్షుడు జగతయ్య, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, సుదర్శన్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, ఫిబ్రవరి 12 : సూర్యాపేట పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను జాతీయ రహదారిపై పట్టుకుని కిలోన్నర గంజాయి సీజ్ చేసి, నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. నిందితులను హైదరాబాద్ మల్కాజ్‌గిరికి చెందిన రోషన్‌కుమార్, ఖమ్మం జిల్లా శివయ్యగూడెం పువ్వాడదయ్ నగర్‌కు చెందిన తెలనాగి మురుగేశ్, ఖమ్మం జిల్లా పాండురంగాపురానికి చెందిన మహ్మద్ అంజద్‌పాషాగా గుర్తించినట్లు తెలిపారు. రోషన్‌కుమార్‌సింగ్ గంజాయిని ఒక బస్తాలో వేసుకుని హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు రాగా మురుగేశ్, మహ్మద్ అంజద్‌పాషా ఖమ్మం నుంచి సూర్యాపేటకు వచ్చారు. వారంతా జమ్మిగడ్డలోని రాజీవ్ పార్కులో ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్నట్లు వివరించారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, సీఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

**వాటర్ పాంట్ల్ ఏర్పాటు అభినందనీయం**

పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యానికి స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు సువెన్ ఫార్మా కంపెనీ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సువెన్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్ కె.వి.శేషగిరిరావు, జనరల్ మేనేజర్ మెయింటనెన్స్ పి.జె. రాయుడు, ఏజీఎం అడ్మినిస్ట్రేషన్ సీహెచ్. వెంకట్‌రెడ్డి, పీఆర్ఓ సైదులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి 8 ఫిర్యాదులు**

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 8 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

సూర్యాపేట, ఫిబ్రవరి 12 : వచ్చే వేసవిని దృష్టితో పెట్టుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు రాగా వాటిలో భూ సమస్యల పరిష్కారం కోసం 17, ఇతర సమస్యలపై 26 వచ్చినట్లు ఆమె తెలిపారు. వాటిని ఆయా శాఖలకు అందించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఓ రామారావునాయక్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీటీడీఓ శంకర్ పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌గా ప్రకాశ్

- వైస్ చైర్మన్‌గా సరిత ఏకగ్రీవం


చైర్మన్‌గా ప్రకాశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 12 : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా ముగిసింది. మున్సిపల్ చైర్మన్‌గా బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్‌గా అలక సరిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇటీవల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి పదవికి రాజీనామ చేయడం, అలాగే చైర్మన్ చందమల్ల జయబాబుపై అవిశ్వాసం నెగ్గడంతో పదవిని కోల్పోయారు. దాంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. సమావేశానికి కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, షహనాజ్, బాషా, అలక సరిత, తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, అమరవరపు లలిత, నూకల సుగుణమ్మ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగవేణి, కుంకు సులోచన హాజరయ్యారు. ఎన్నికకు కావాల్సిన పూర్తి కోరం ఉండడంతో ఆర్డీఓ ఎన్నిక నిర్వహించగా చైర్మన్, వైస్‌చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు పదవులను కాంగ్రెస్ కైవసం చేసుకున్నది.

## కరాటేలో కిట్స్ విద్యార్థినుల ప్రతిభ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 : వరంగల్ నర్సంపేట పట్టణంలో నిర్వహించిన షాకోకాన్ జపాన్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన కిట్స్ ఇంజినీరింగ్ విద్యార్థినిలు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించినట్లు చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ సోమవారం తెలిపారు.

డిప్లొమో విద్యార్థినులు శైలజ, అఖిల, ధ్రుత ప్రథమ బహుమతి సాధించగా, ప్రణీత, పావని (బీటెక్) ద్వితీయ బహుమతి సాధించినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL 3718 IL 260 WB
BS4 2019 MODEL
TS29TA0459,
DEAL NO: AVK01449D
Cell No. 9959445310
D.No.797, 1st Floor
Bharath Reddy Complex, Main Road,
Kodada, Suryapet (Dist.), 508206

CHANGE OF NAME
I GADDPATI SUDHAKER, S/o. YADAIAH (OLD NAME) R/O. H.NO.3-4, PANDENAPALLY VILLAGE, KATTANGOOR MANDAL, NALGONDA DISTRICT. VIDE AFFIDAVIT DATED 21/12/2023 SWORN BEFORE NOTARY/ADVOCATE BACHU VENKATARAMANA CHANGED MY NAME GADDAPATI SUDHAKAR S/o. YADAIAH (NEW NAME).

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

## బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

- ఆ పార్టీ తుంగతుర్తి మండలాధ్యక్షుడు సీతయ్య


తుంగతుర్తి సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

మఠంపల్లి, ఫిబ్రవరి 12 : కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు రైతులు, పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో చలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సైదమ్మ, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, బీఆర్ఎస్ నాయకులు అశోక్, భరత్‌నాయక్, హఫీజ్‌ఖాన్, కొండేటి సుధాకర్ రెడ్డి, పిండిప్రోలు రామచంద్రయ్య, వల్లపుదాసు బాలకృష్ణ, కుర్రి సైదులు, బద్రంరాజు రామారావు పాల్గొన్నారు.

తిరుమలగిరి : నేడు నల్లగొండలో జరిగే కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభకు నియోజకవర్గం వ్యాప్తంగా 10 వేలకు పైగా జనం తరలి రానున్నట్లు వెల్లడించారు.

తుంగతుర్తి : నల్లగొండలో మంగళవారం జరిగే కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండలంలోని బండరామారం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు వీరబోయిన రమేశ్, పులుసు ఉప్పలయ్య, ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు.

నాగారం : కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు అంబయ్య, బాలమల్లు, చంద్రమౌళి, అంజయ్య, కిరణ్, యాదగిరి పాల్గొన్నారు.

మోతె : నల్లగొండలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సతీశ్, రామకోటయ్య, జానిపాషా, ముత్తయ్య, దేవులనాయక్, నగేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బరాఖత్‌గూడెంలో చోరీ

మునగాల, ఫిబ్రవరి 12 : తాళం వేసిన ఇంట్లోకి చొరబడి దుండగులు 3 తులాల బంగారం, రూ.75 వేలు అపహరించుకుపోయారు. ఈ ఘటన మండలంలోని బరాఖత్‌గూడెంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుండు కళావతి ఈ నెల 10న భద్రాచలం జిల్లా మణుగురులో బంధువుల ఇంటికి శుభాకార్యానికి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి ప్రవేశించి బీరువా తెరిచి అందులో ఉన్న 3 తులాల బంగారం, రూ.75 వేల నగదును అపహరించుకుపోయారు. ఇంటి తాళం పగులగొట్టి ఉండడాన్ని చూసిన చుట్టుపక్కల వారు ఫోన్ ద్వారా కళావతికి సమాచారం అందించారు. ఆమె ఇంటికి చేరుకుని చూడగా బంగారం, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## మీగడంపహాడ్‌తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


కోదాడ రూరల్ : సీసీ రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీపీ రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి

పాలకవీడు, ఫిబ్రవరి 12 : మండలంలోని మీగడంపహాడ్ తండాలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.25 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, నాయకులు నరసింహ, చంద్రు రామారావు. పాండు పాల్గొన్నారు.

**కాపుగల్లులో..**

కోదాడ రూరల్ : మండలంలోని కాపుగల్లు 7వ వార్డులో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ మల్లెల రాణి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, కార్యదర్శి కల్యాణ్‌చక్రవర్తి, తుమాటి వరప్రసాద్‌రెడ్డి, రేవూరి వెంకటాచారి, రోషయ్య, ప్రవీణ్, ముత్తవరపు మురళి, కాసాని రామారావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**మఠంపల్లి మండలంలో..**

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండా, రామచంద్రాపురంతండాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూక్య మంజానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, మాజీ సర్పంచులు భీముడునాయక్, రామారావునాయక్, మాజీ ఎంపీటీసీ బోడ్క నాయక్ పాల్గొన్నారు.

## ఈ 21 నుంచి గాజులమల్కాపురం సమ్మక్క-సారలమ్మ జాతర

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 12 : ఈ నెల 21 నుంచి 24 వరకు మండలంలోని గాజులమల్కాపురంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి తెలిపారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ప్రాంగణంలో జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మేడారంలో జరిగే జాతరకు వెళ్లలేని భక్తులు గాజులమల్కాపురం జాతరకు చేరుకుని దేవతలకు మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, మామిడి వెంకన్న, బండి మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచ్‌లకు సన్మానం


మాజీ సర్పంచ్ నాగలక్ష్మీమల్లేష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ జ్యోతిమధుబాబు

నడిగూడెం, ఫిబ్రవరి 12 : ఇటీవల పదవీ విరమణ పొందిన సర్పంచులను ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు మాట్లాడుతూ గ్రామాల్లో వారు చేసిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, బూతూకూరి వెంకటరెడ్డి, పలు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి

- ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ ఉద్దమ్‌సింగ్ గౌతమ్


గడ్డిపల్లిలో వ్యవసాయ ప్రదర్శనను తిలకిస్తున్న ఉద్దమ్‌సింగ్ గౌతమ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 12 : రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ ఉద్దమ్‌సింగ్ గౌతమ్ అన్నారు. సోమవారం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పురుగుమందుల అవశేషాలు లేని ఉత్పత్తులను సాధించడానికి, సాగు ఖర్చులను తగ్గించడానికి రైతులు కృషి చేయాలని చెప్పారు. రైతుల ఉత్పతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు సొంత ఉత్పత్తులను ఎఫ్‌పీఓ ద్వారా ఎగుమతి చేయాలని సూచించారు. గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు తయారు చేసిన 2023-24 ప్రోగామ్స్, జీవన ఎరువులు, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల కర దీపికలను ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డి.నరేశ్, సీనియర్ శాస్త్రవేత్తలు జేవీ ప్రసాద్, ఏఆర్ రెడ్డి, మాలతి, స్నేహలత, బోర్డు సభ్యులు ఘంటా లక్ష్మిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బస్సులో గుండెపోటుతో మహిళ మృతి

మునగాల, ఫిబ్రవరి 12 : బస్సు ప్రయాణంలో గుండెపోటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణకుమారి అనే మహిళ తన భర్త అప్పారావుతో కలిసి ఏసీ స్లీపర్ కోచ్ ప్రైవేట్ బస్సులో హైదరాబాద్ నుంచి విజయవాడకు బయల్దేరింది. కాగా మార్గమధ్యలో ఆమె చాతి నొప్పికి గురైంది. విషయాన్ని భర్తకు తెలుపగా 108కు సమాచారం అందించారు. 108 ఈఎంటీ నాగేశ్వర్‌రావు మహిళకు సీపీఆర్ నిర్వహించారు. ఫలితం కనిపించకపోవడంతో చికిత్స కోసం కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దంపతులు తమ కూతురి గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని వెళ్తుండగా ఈ విషాదం చోటు చేసుకున్నది.

## నిరవధిక బంద్‌కు కార్పెంటర్ల పిలుపు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 12 : కార్పెంటర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరవధిక బంద్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట అధ్యక్షుడు బైరోజు లింగాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ కంపెనీలతో పాటు ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి పెరుగడంతో పనులు దొరకక కార్పెంటర్ల జీవనోపాధి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరవధిక బంద్ నిర్వహిస్తున్నందున కార్పెంటర్ అనుబంధ వృత్తుల వారు సహకరించాలని కోరారు.

## ఈ 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు


నూతనకల్‌లో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

నూతనకల్, ఫిబ్రవరి 12 : కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16 అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు చిల్పకుంట్ల గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు గంట నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి, పోలెబోయిన కిరణ్, దేశోజు మధు, పిడమర్తి భరత్, మున్న అశోక్, సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : ప్రధాని మోదీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి, అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపట కాశయ్య పాల్గొన్నారు.

## చిలుకూరు శివాలయ కమిటీ చైర్మన్‌గా ఏడుకొండలు

చిలుకూరు,ఫిబ్రవరి 12 :చిలుకూరు శివాలయం ఆలయ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన కైలాసపు ఏడుకొండలు నియామకమయ్యారు. వైస్ చైర్మన్‌గా బాలెబోయిన రవి, ప్రధాన కార్యదర్శిగా కడియాల శ్రీను, సహాయ కార్యదర్శులుగా కందుకూరి శ్రీను, బోరెడ్డి అచ్చుత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కాసాని గురవయ్య, కోశాధికారిగా కట్టెకోల సత్యనారాయణను ఎన్నుకోన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

మోతె, ఫిబ్రవరి 12 : మండలంలోని నామవరం ప్రభుత్వ పాఠశాలకు దాత కీసర విజయపాల్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు ఆట వస్తువులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జనార్దన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు రూ. 10వేల విలువ గల ఆట వస్తువులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం దాత కీసర విజయపాల్‌రెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్ కిశోర్, డేవిడ్, సురేశ్ కుమార్, రామ్మూర్తి పాల్గొన్నారు.

## పదోన్నతుల తర్వాతే నియామకాలు చేపట్టాలి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 12 : పదోన్నతుల తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం నియామకాలు చేపట్టాలని మేళ్లచెర్వు శివారులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళి, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలకవీడు ఎస్ఐగా లక్ష్మీనరసయ్య

పాలకవీడు, ఫిబ్రవరి 12 : పాలకవీడు ఎస్ఐగా కె.లక్ష్మీనర్సయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న లింగయ్య సూర్యాపేట సీసీఎస్‌కు బదిలీ కాగా నల్లగొండ డీసీఆర్‌బీలో పని చేస్తున్న లక్ష్మీనరసయ్య బదిలీపై పాలకవీడుకు వచ్చారు.

**నేరేడుచర్ల ఎస్ఐగా రవీందర్‌నాయక్**

నేరేడుచర్ల : నేరేడుచర్ల ఎస్ఐగా ఆజ్మీర్ రవీందర్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐప రమేశ్ బదిలీపై మేళ్లచెరువుకు వెళ్లగా సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌గా ఉన్న రవీందర్‌నాయక్ నేరేడుచర్లకు వచ్చారు.

**గరిడేపల్లి ఎస్ఐగా సైదులు**

గరిడేపల్లి : గరిడేపల్లి ఎస్ఐగా ఈ.సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్ఐగా పనిచేసిన వెంకట్‌రెడ్డి నాగారం పీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

**కోదాడ రూరల్ ఎస్ఐగా అనిల్‌రెడ్డి**

కోదాడ రూరల్ : కోదాడ రూరల్ ఎస్ఐగా అనిల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతగిరి ఎస్ఐగా పని చేసే ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసే ఎస్ఐ సాయిప్రశాంత్‌ను సూర్యాపేట వీఆర్‌కు అటాచ్ చేశారు.

**మునగాల ఎస్ఐగా అంజిరెడ్డి బాధ్యతలు**

మునగాల, ఫిబ్రవరి 12 : మునగాల ఎస్ఐగా అంజిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, పీసీలు రాంబాబ్‌గౌడ్, గురుస్వామి, వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

**మోతె ఎస్ఐగా యాదవేందర్‌రెడ్డి**

మోతె : మోతె ఎస్ఐగా బి.యాదవేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన కోదాడ టౌన్‌లో పని చేస్తూ మోతెకు బదిలీపై వచ్చారు.

**నడిగూడెం ఎస్ఐగా అజయ్‌కుమార్**

నడిగూడెం : నడిగూడెం మండల ఎస్ఐగా అజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నడిగూడెంలో పని చేస్తున్న ఎస్ఐ ఏడుకొండలు బదిలీపై తుంగతుర్తి వెళ్లారు. నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ పని చేస్తున్న అజయ్‌కుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

**చిలుకూరు ఎస్ఐ రాంబాబుగౌడ్**

చిలుకూరు : చిలుకూరు ఎస్ఐగా రాంబాబుగౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,సిబ్బంది శ్రీకాత్, నరేశ్, నాగరాజు,సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు మహా శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 12 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 8 నుంచి 12 వరకు నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు హాజరు కావాలని కోరారు.

**14న వస్తువుల విక్రయానికి వేలం**

మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుతో పాటు కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు కోసం బుధవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు.

ఇన్ ది కోర్ట్ ఆఫ్ ది సీనియర్ సివిల్ జడ్జి ఎట్ హుజూర్‌నగర్
ఇ.పి.నెం.6/2016
ఇన్
ఓ.ఎస్.నెం.8/2015
బిట్వీన్:
బోగాల శంభిరెడ్డి ...డిక్రీ హోల్డర్
మరియు
పెండికట్ల నాగేశ్వరరావు (డైడ్) – అదర్స్
... జడ్జిమెంట్ డెటార్స్
వేలం ప్రకటన
సమస్త ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన డిక్రీ హోల్డరు తన బాకీ సొమ్ము రూ.3,68,971/-లు (ది.21-11-2015 నాటికి) రాబట్టుకొనుటకు పైన తెలిపిన జడ్జిమెంటు డెటార్స్‌కు చెందిన దిగువ షెడ్యూలు ఆస్తిని వేలం వేయమని గౌరవనీయ కోర్టు వారిని కోరియున్నారు. సదరు వేలం పాట ది.06-03-2024వ తేదీన ఉదయం గం॥10-30 ని॥ల నుండి జరుపుటకు కోర్టు వారు నిర్ణయించినారు. కోర్టు వారు నిర్దేశించిన షరతుల ప్రకారం వేలంపాటలో ఎవరైననూ పాల్గొని ఆస్తిని కొనుగోలు చేయవచ్చును.
షెడ్యూలు
సూర్యాపేట జిల్లా, మేళ్ళచెర్వు మండలం మరియు మేళ్ళచెర్వు రెవిన్యూ & గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెం.797/ఎ/3లో ప్లాటు నెం.16 గల 564 చ.గ.ల విస్తీర్ణంలో కట్టబడిన రెండు అంతస్తుల నివాస గృహము ఇం.నెం.4-65/1/2 దీనికి హద్దులు:
తూర్పు: బోగాల నాగలక్ష్మి, D/o. నక్కా వెంకట్రావమ్మ భూమి, పడమర: గ్రామ పంచాయితీ బజారు, ఉత్తరము: జక్కుల మంగమ్మ ఖాళీ స్థలం, దక్షిణం: చింతల మధు ఇల్లు మరియు ఖాళీ స్థలం
డిక్రీ హోల్డరు విలువ: రూ.5,00,000/-,
జడ్జిమెంటు డెటారు విలువ తెలుపలేదు
కోర్టు బెయిలిఫ్ విలువ: రూ.50,00,000/-
సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ విలువ రూ.10,03,200/-
// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//
కోదాడ
తేది:12-02-2024
సం/- వై.సుధాకర్‌రెడ్డి బి.కామ్.,యల్.యల్.బి.,
డిక్రీ హోల్డరు తరపు అడ్వకేటు
ఇం.నెం.3-217/1/ఎ, నయానగర్, కోదాడ,
సూర్యాపేట జిల్లా, సెల్:9912216122